RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 23 మార్చి 2026 quicktodaynews.com



## వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపిన అర్చకులు నరసింహచార్యులు





**నార్కెట్పల్లి, మార్చి 23(క్విక్ టుడే న్యూస్ ):**

22-3-2026 ఆదివారం నాడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారికి తెలంగాణ ప్రభుత్వంశాసనసభ విప నియమితులు గా అయినందుకు మాంద్ర శ్రీ ఆంజనేయ స్వామి అర్చకులు బ్రహ్మ శ్రీ డా॥ఉత్తరపల్లి నరసింహచార్యులు వేదమంత్రాలతో ఆశీర్వదించి పుష్ప గుచ్ఛం గజమాలతో అర్ధిక శుభాకాంక్షలు తెలిపిఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ దొండ రమేష్ అలు దాస్ మహేష్ గుండె రవి పున్న పాండు పంగ రాములు గుండు నరసింహా మెట్టు రమేష్ నాగరాజు కుమ్మరి కుంట్ల రమేష్ రాజేష్ బట్టు కృష్ణయ్య మల్లి బోయిన మల్లెష్ శంకర్ ప్రజ్ఞాపురం రాజు శివ శ్రీరాములు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం





**తొర్రూరు మార్చి 22(క్విక్ టుడే న్యూస్)**

తొర్రూరు మండలంలోని దుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న తండాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ బాదావత్ విజయ లింబ అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ పరిధిలోని భీముడు తండాలో సిసి రోడ్డు పనులకు స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.గ్రామంలో సమస్యలు లేకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభు, కాంగ్రెస్ పార్టీ మండల గిరిజన నాయకులు జాటోత్ సురేష్ నాయక్,గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ అశోక్ నాయక్,3వ వార్డు పార్టీ అధ్యక్షులు జాటోత్ మోహన్,నాయకులు జాటోత్ వెంకన్న,లక్ పతి,తండావాసులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా బాలాజీ నగర్‌లో పందిరి గుంజ ప్రతిష్ట కార్యక్రమం





**జనగామ, మార్చి 22 (క్విక్ టుడే న్యూస్):**

మార్చి 27వ తేదీన శ్రీరామనవమి పురస్కరించుకొని మూడో వార్డులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రేణుక ఎల్లమ్మ దేవాలయ ముందు పందిరి గుంజా నాటే కార్యక్రమం శాస్త్రోక్తంగా పూజ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి కాలనీవాసులు దేవాలయ కమిటీ బాధ్యులు సభ్యులు మహిళలు యువకులు హాజరైనారు భక్తులు 27న కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరినారు అలాగే సీతారాముల కళ్యాణానికి ఆర్థిక హార్దిక సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి,ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్, నిర్వాహకులు, భక్తులు దూడల రమేష్, బెలిదె శ్రీధర్, లగిశెట్టి కృష్ణమూర్తి, మోటె శ్రీనివాస్, పెండ్లి సత్తిరెడ్డి, టీవీ యాన్ రెడ్డి, దోసపాటి శ్రీనివాస్, గొట్టం శ్రీధర్ రెడ్డి, కెమిడీ రాజశేఖర్, గూడెల్లి రాజు, బైరు నాగరాజు,సివిఎల్ యన్ రెడ్డి, ఐత జయరాములు,సత్యనారాయణ, మంగ శివశంకర్,జోగు కొండయ్య, మచ్చ ప్రవీణ్ గౌడ్. దూడల శోభా రాణి, పద్మావతి, మంజుల, రేణుక, అనిత, కళావతి, దీప తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు మార్చి 22(క్విక్ టుడే న్యూస్)**

సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44,పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.20,20,500 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు.నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిరుపేదల ఇబ్బందులు గుర్తించి సీఎంఆర్ఎఫ్ సాయం తక్షణ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రకటించారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, నాయకులు పింగిలి ఉష,ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి,బసన బోయిన రాజేష్ యాదవ్,ముద్దం మహబూబ్ రెడ్డి, ప్రతి కంఠం దేవేందర్ రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలి

### నిరుద్యోగును , వృద్ధులను,మహిళలను ఆరు గ్యారెంటుల పేరుతో మోసం చేసిన ప్రభుత్వం

### విలేకరుల సమావేశంలో శెట్టిపాలెం బీఆర్ఎస్ గ్రామశాఖ విమర్శలు




**వేములపల్లి, మార్చి 23(క్విక్ టుడే )**

2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటు వంటి ఆర్ గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణ రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలకు ఆరు గ్యారంటీల రూపంలో 450 ప్రకటించారని ప్రకటించిన హామీలలో ఇంతవరకు ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు పరచలేదని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాల ఊసే లేదనివృద్దులు,వితంతువులు, ఒంటరి మహిళలకు,వికలాంగులకు అధికారంలోకి రాగానే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇస్తున్న 2000,4000 కాకుండా 4000 6000 ఇస్తామని ప్రకటించి ఇంతవరకు ఇవ్వలేదని అలాగే ప్రతి ఒక్క మహిళకు నెలకు 2500 ప్రకటించి ఇంతవరకు ఆ ఊసే లేదని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్క వర్గాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఈ హామీలన్నీ అమలు కావాలంటే వాటికి చట్టబద్ధత కల్పిస్తే నెరవేరుతాయని వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి దీనిపై అసెంబ్లీలో చర్చించాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్దపంగ సైదులు,బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్ట మల్లేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ మజ్జిగ సుధాకర్ రెడ్డి,మాజీ పీఏసీఎస్ చైర్మన్ కాట్రగడ్డ రాజగోపాల్ రావు,వార్డ్ మెంబర్ ఎర్రబెల్లి చంటి, దుర్గమ్మ, కట్టా మహేష్, కవిత కళ్యాణి,మట్టమ్మా, వేణు, నాగరాజు, కట్టా వెంకటమ్మ, శ్రీధర్, వీరాస్వామి, లక్ష్మిమ్మ మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది



### మంచుప్పుల సర్పంచ్ భర్త, ఉపసర్పంచ్

# ఇతరుల పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### జేరిపోతుల ఉపేందర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యాదాద్రి జోన్ కోర్డినేటర్

**జనగామ, మార్చి 22 (క్విక్ టుడే న్యూస్):**

పాలకుర్తి మండలం, మంచుప్పుల గ్రామంలో ఎస్సి మాదిగ వార్డు సభ్యుడి పైన జరిగిన దాడి మీద తెలంగాణ రాష్టం అంబేద్కర్ యుజన సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఆదివారం మంచుప్పుల గ్రామంలో పర్యటించింది. ఎస్సి మాదిగ వార్డు సభ్యుడు గోగుల సంపత్ కుమార్ పైన ఫిబ్రవరి 11 వ తేదీన పాత గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ భర్త బోలగలా శ్రీనివాస్ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, జంగిలి సమ్మయ్య, చీలూరి శ్రీనివాస్ లు కులం పేరుతో, భౌతికంగా దాడి చేసిన సంఘటన లో గ్రామంలో ని పలువురు సాక్షులను కలిసి వారి నుండి సమాచారం తీసుకున్నారు.ఈ సంఘటన లో గోగుల సంపత్ కుమార్ ను కులం పేరుతో సర్పంచ్ భర్త దూసించి నట్టు నిజ నిర్ధారణ కమిటీ పరిశీలన తెలిందని తెల్చిచెప్పారు.ఈ సందర్భంగా జేరిపోతుల ఉపేందర్ మాట్లాడుతూ మంచుప్పుల సర్పంచ్ భర్త, ఉపసర్పంచ్ ల పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధితుడు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి 40 రోజులు దాటినా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం పాలకుర్తి ఎస్ఐ నిర్లక్ష్యానికి పరకాష్ట గా మారిందన్నారు. ఇప్పటికైనా పోలీస్ లు బాధితుడి పక్షాన నిలబడి నిందితుల పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలిని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రాష్ట్ర, జాతీయ ఎస్సి, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకుపోయి,



బాధితుడికి న్యాయం జరిగే వరకు అంబేద్కర్ యువజన సంఘం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్, బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపాక అధ్యక్షులు ఎడవెల్లి సోము, స్థానిక వార్డు సభ్యులు గోలి ప్రవీణ్ రెడ్డి, పడమటింటి భాస్కర్, ఉదరి యాకన్నా, మాజీ వార్డు సభ్యులు భువండ్ల రాములు, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు జోడు సోమన్న, ఉదరి సుధాకర్, యూత్ అధ్యక్షులు గదం మధు,కాకర్ల యాకన్నా, మైనారిటీ అధ్యక్షులు ఎస్కె ఫాషా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

## ఎంసీపీఐ(యూ) డిమాండ్

**కేసముద్రం, మార్చి 22(క్విక్ టుడే న్యూస్)**

కేసముద్రంలో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు మర్రిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు.రోడ్ల విస్తరణ పనులు ప్రారంభించి ఆరు నెలలు గడిచినా పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదివారం తెలిపారు.రోడ్ల వెంట తవ్విన కాల్వలను అలాగే వదిలేయడంతో మురికి నీరు రోడ్లపైకి చేరి దుర్గంధం వ్యాపిస్తోందన్నారు. నిర్మాణం పూర్తికాక కంకర గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రోడ్డు డివైడర్లు ఎత్తుగా నిర్మించడం వల్ల దుకాణదారుల వ్యాపారం దెబ్బతింటోందని, ప్రజల రాకపోకలకు మధ్యలో మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు లైన్లు కలపకపోవడంతో రాత్రివేళల్లో చీకటి నెలకొంటోందని విమర్శించారు.నత్తనడకన సాగుతున్న పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్కువ సిబ్బందితో పనులు చేపట్టడం సమస్యలను పెంచుతోందన్నారు. కొన్ని చోట్ల ఇండ్ల మెట్లు తొలగించడంతో ప్రజలు బయటకు రావడానికే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రోడ్డు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## జెరోం మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ నెల్లుట్ల
# సంఘ అధ్యక్షులుగా నల్ల సీమోన్ నియామకం



**జనగామ, మార్చి 22 (క్విక్ టుడే న్యూస్):**
జెరోం మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ నెల్లుట్ల సంఘలో నూతన కమిటీని నిర్ణయించడం జరిగింది వాక్య పరిచర్య సంస్థ అధ్యక్షులు శ్రీ కె ఎల్మర్ విక్టరీ ఆదేశానుసారం సంఘ పెద్దల నిర్ణయం మేరకు అధ్యక్షులుగా నల్ల సీమోన్, కార్యదర్శిగా కొండ్ర యోనా, కోశాధికారిగా జగ్గం అశోక్, ఉపాధ్యక్షులుగా కత్తుల సామెల్ , సహాయ కార్యదర్శిగా చీటూరి సతీష్, కార్యవర్గ సభ్యులుగా జగ్గం సామెల్ ,బండారి బిక్షపతి గారు, నర్సింగ చంద్రపాల్, తూర్పాటి ఆశీర్వాదం, చిత్తూరు ఏలియా ని నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి ఇమ్మానియేల్ నల్ల అశోక్ ,పెరుమెల్లి విజయ్ ,నల్ల విజయ్, ఇటుకల ప్రభు కిరణ్, గొంగళ్ల రాజు, ఇతర సంఘ పెద్దలు పాల్గొనడం జరిగింది

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం
# కవి సమ్మేళనంలో జనగామ కవులు






**జనగామ, మార్చి 22 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సాహిత్య విభాగం నిర్వహించిన కవి సమ్మేళనంలో జనగామ జిల్లాకు చెందిన నలుగురు కవులు పాల్గొని కవితాగానం చేసి ఘనంగా సన్మానం పొందారు.
ఆదివారం హైదరాబాద్ జరిగిన ఈ సమ్మేళనంలో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి లగిశెట్టి ప్రభాకర్, కవి చిత్రకారుడు మసురం రాజేంద్రప్రసాద్, పాలకుర్తి బమ్మెర గ్రామానికి ప్రముఖ కవి మాన్యపు భుజేందర్, దేవరుప్పులకు చెందిన కవి అంకాల సోమయ్య పాల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, సాహిత్య విభాగం అధ్యక్షుడు వంగరి విష్ణు నిర్వహణ సారథ్యంలో కొనసాగిన కవి సమ్మేళనంలో యుద్దాలు వద్దు శాంతి కావాలని, అలాగే సామాజిక చైతన్య అంశాలను కథ వస్తువులుగా మలుచుకుని గానం చేసిన కవితలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆహ్వానించిన నిర్వాహకులకు పాల్గొన్న కవులు ధన్యవాదాలు తెలిపారు.




## రాష్ట్రస్థాయి దీర్ఘ కవితల
# సదస్సులో తూర్పింటి నరేశ్





పెబ్బేరు, మార్చ్ 22 (క్విక్ టుడే న్యూస్):
బీసీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ, భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి బీసీ కుల వృత్తుల దీర్ఘ కవితల సదస్సు రవీంద్ర భారతి(అని శెట్టి రజిత వేదిక) హైదరాబాద్ లో జరిగింది. రామోజు హరగోపాల్ సభాధ్యక్షులు, ముఖ్యఅతిథిగా డాక్టర్ బెల్లి యాదయ్య, విశిష్ట అతిథిగా డాక్టర్ నాలేశ్వరం శంకర్ వ్యవహరించిన ఈ వేదికలో "సగరుల ఉనికికి సజీవ దృశ్య రూపమే మెట్న" ఉప్పరి తిరుమలేష్ రచించిన దీర్ఘ కవితపై డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ సమీక్ష చేశారు. మెట్న పై సమీక్ష చేసినందుకుగాను నరేశ్ కుమార్ ను నిర్వహకులు సన్మానించారు.

# గోశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

## రూ.60,116 విరాళం అందచేత





**తొర్రూరు మార్చి 22(క్విక్ టుడే న్యూస్)**
పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ గోశాలకు తొర్రూరు జడ్పీఎస్ఎస్ 1984--85 పదవ తరగతి పూర్వ విద్యార్థులు చేయూతనందించారు. గోశాల నిర్వహణ, సంరక్షణ కోసం రూ.60,116/- నగదును విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మిత్ర బృందం ప్రతినిధులు పెదగాని సోమయ్య, కల్లూరి నాగేంద్ర చారి మాట్లాడుతూ, తమ బ్యాచ్ సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న మిత్రులను ఆదుకోవడంతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యమవుతున్నామని చెప్పారు.గోసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, సమాజంలోని ప్రతి వ్యక్తి గోమాతకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గోశాలల అభివృద్ధికి తమ వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తంగిరాల శ్రీనివాసరావు, కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి, పెండెం రమేష్, చిట్యాల వెంకన్న, మాచర్ల శంకర్, మడిపెద్ది కొమురయ్య, మడిపెద్ద సోమయ్య, దీకొండ వెంకటయ్య, ముత్తినేని రాజమల్లు,దురుసోజు నాగేశ్వరరావు, అనుమాండ్ల కుశలవరెడ్డి, కే వెంకటరమణ, జన్నపురెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబుల ఆటకట్టు
# వీకెండ్ వేటలో 214 మంది ఖైదీ!

### మల్కాజిగిరిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్
### మద్యం మత్తులో యాక్సిడెంట్ చేస్తే 10 ఏళ్ల జైలు శిక్ష

**మల్కాజిగిరి, మార్చి22 (క్విక్ టుడే న్యూస్) :**
వీకెండ్ ఎంజాయ్‌మెంట్‌లో భాగంగా మత్తులో జోగుతూ రోడ్లపైకి వచ్చిన మందుబాబులకు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు షాకిచ్చారు. గత శని, ఆదివారాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీగా వాహనదారులు పట్టుబడ్డారు. నిబంధనలు



అతిక్రమించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 214 మందిపై కేసులు నమోదు చేశారు. ?పోలీసులు పట్టుకున్న కేసుల్లో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం. పట్టుబడిన వారిలో ద్విచక్ర వాహనదారులు 187, కార్లు, ఫోర్ వీలర్లు 21, ఆటోలు 5, ఒక భారీవాహనం పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ?పట్టుబడిన వారిలో ఆల్కహాల్ శాతం (బీఏసీ) పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. 189 మందిలో 36 ఎంజీ నుంచి 200 ఎంజీ వరకు ఉండగా, 10 మందిలో అత్యధికంగా 301 ఎంజీ నుంచి 550 ఎంజీ మధ్య మద్యం శాతం నమోదైంది. వీరిందరినీ త్వరలోనే కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ?మద్యం మత్తులో వాహనం నడిపి ఎవరి ప్రాణాలకైనా ముప్పు కలిగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని డీసీపీ హెచ్చరించారు. కొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), 2023లోని సెక్షన్ 105 ప్రకారం కేసు నమోదు చేస్తామని, నేరం రుజువైతే 10 ఏళ్ల



వరకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు. ?మార్చి 15 నుంచి 21 వరకు మొత్తం 128 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కోర్టులో పరిష్కారమయ్యాయి. ఇందులో ?120 మందికి జరిమానా విధించగా.. 1?08 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది.

# కొత్తూరులో పెద్దమ్మ తల్లి పట్నాలు..

**కొత్తూరుమార్చి22 (క్విక్ టుడే న్యూస్)**
హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి పట్నాల ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. వీఱఅఱర్‌వతీ ఝఇఝఅ ఖబఝతీ। కొత్తూరులో పెద్దమ్మ తల్లి పట్నాలు.. హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్వీఱఅఱర్‌వతీ ఝఇఝఅ ఖబఝతీ। ధర్మారం, మార్చి 22: ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి పట్నాల ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా



గ్రామస్తులు డప్పు చప్పులతో మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం లక్ష్మణ్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్దమ్మ గుడి మండప నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. ఈ ఉత్సవంలో ముదిరాజ్ సంఘం కుల పెద్దలు, సర్పంచ్ భూక్య సంగీత, ఉప సర్పంచ్ సామల భూషణం, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ తాళ్ల మల్లేశం, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, డీసీసీ కార్యదర్శి కొత్త నర్సింహం, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు కాంపల్లి పోచయ్య, పార్టీ నాయకుడు చింతల ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రైవేటు బిల్లును ఆమోదించాలి..

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే ప్రైవేటు బిల్లును ప్రభుత్వం ఆమోదించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అసెంబ్లీలో ప్రైవేటు బిల్లును ఆమోదించాలి..
మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గంగాధర, మార్చి 22 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే ప్రైవేటు బిల్లును ప్రభుత్వం ఆమోదించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ మోసం చేసేలా ఉందని ఎద్దేవా చేశారు. గంగాధర మండలంలోని మధురానగర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ వర్గానికి అనుకూలంగా లేదన్నారు.
ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం కరువుతో అల్లాడిందని, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాడని గుర్తు చేశారు. ప్రజలకు న్యాయం చేకూరేలా నాటి కేసీఆర్ బడ్జెట్ ఉంటే, ప్రజలను మోసం చేసేలా రేవంత్ రెడ్డి బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ.23,170 కోట్లు మాత్రమే వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు రైతుబంధు ఇవ్వడానికి మాత్రమే సరిపోతుందన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు అమలు చేసే, చట్టబద్ధత కల్పించడానికి తొలి సంతకం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో వచ్చే శుక్రవారం అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు ప్రవేశ పెట్టనున్నట్లు, దమ్ముంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రైవేటు బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.



RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 23 మార్చి 2026
quicktodaynews.com


## పేద మహిళలకు చీరల పంపిణీ

### మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవంతం




**మేడిపల్లి. మార్చి22 (క్విక్ టుడే న్యూస్):**



మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం మేడిపల్లిలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో మనిచర్ల లావణ్య ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల కేశవనాథం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్ రాజోజు నరసింహ చారి, లయన్ బింగి బిక్షపతి, లయన్ శారద, లయన్ దుర్గా, లయన్ లావణ్య, మేకల మల్లేశం, లయన్ సావిత్రి, లయన్ పరమేశ్వరి, లయన్ ప్రభాకర్, లయన్ సదానందం గౌడ్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన డా.పెరుమాళ్ల ప్రదీప్ కుమార్

**హైదరాబాద్, మార్చి22 (క్విక్ టుడే న్యూస్):**




తెలంగాణ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్ డా. పెరుమాళ్ల ప్రదీప్ కుమార్ అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో వెండి పతకాన్ని సాధించి, వరల్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌గా గుర్తింపు పొందారు. డా. సత్యవోలు రాంబాబు (ఫౌండర్, సీఈవో) ఆధ్వర్యంలో విశాఖపట్నం నగరంలో నిర్వహించిన "విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఉగాది పురస్కారాలు 2026" కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంకబ్రత బగ్చి ఐపీఎస్, తుమ్మిడి రామ్ కుమార్, రవి శంకర్ మాలిసెట్టి ఐఆర్ఎస్ (డిప్యూటీ కమిషనర్, కస్టమ్స్), సినీ నటుడు రాజీవ్ కనకాల, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.
ప్రదీప్ కుమార్ ఈ విజయం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలవడమే కాకుండా, భవిష్యత్ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

### ఎమ్మెల్యే వేముల వీరేశంనకు శుభాకాంక్షలు

## తెలిపిన అర్చకులు నరసింహచార్యులు

**నార్కెట్పల్లి, మార్చి23 (క్విక్ టుడే న్యూస్ ):**

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకు తెలంగాణ ప్రభుత్వం శాసనసభ విప్‌గా నియమితులు చేసినందుకు మాండ్ర శ్రీ ఆంజనేయ స్వామి అర్చకులు బ్రహ్మ శ్రీ డా॥ఉత్తరపల్లి నరసింహచార్యులు ఆదివారం వేదమంత్రాలతో ఆశీర్వదించి పుష్ప గుచ్ఛం గజమాలతో అర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ దొండ రమేష్ అలు దాస్ మహేష్ గుండె రవి పున్న పాండు పంగ రాములు గుండు నరసింహ మెట్టు రమేష్ నాగరాజు కుమ్మరి కుంట్ల రమేష్ రాజేష్ బట్టు కృష్ణయ్య మల్లి బోయిన మల్లెష్ శంకర్ ప్రజ్ఞాపురం రాజు శివ శ్రీరాములు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**వేములవాడ అగ్నిమాపక అధికారి శంకర్ వేసవికాలంలో వచ్చే అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వేములవాడ అగ్నిమాపక కేంద్రం ఇంచార్జ్ అధికారి శంకర్ అన్నారు.**

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.. వేములవాడ అగ్నిమాపక అధికారి శంకర్ ఎవఎబశ్రీఖుఝుఝు । వేములవాడ, మార్చి 22: వేసవికాలంలో వచ్చే అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వేములవాడ అగ్నిమాపక కేంద్రం ఇంచార్జ్ అధికారి శంకర్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదివారం అవగాహన కల్పించారు.



# బడ్జెట్‌లో విద్యాశాఖకు అన్యాయం

### ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్

### ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం

**మేడిపల్లి, మార్చి22 (క్విక్ టుడే న్యూస్):**

బడ్జెట్‌లో విద్యాశాఖకు నిధులు కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని ఏఐఎస్ఎఫ్. మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ డిపో ధర్నా చౌక్ వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని, సీఎం రేవంత్ వద్ద విద్యాశాఖ ఉన్న బడ్జెట్ లో ఎన్నికల హామీ ప్రకారం నిధులు కేటాయించకుండా రేవంత్ రెడ్డి ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ విద్యా వ్యవస్థని నిర్వీర్యం చేస్తున్నారని రూ.3,24,234లక్షల కోట్లతో మొత్తం బడ్జెట్ ప్రవేశపెట్టగా విద్యారంగానికి కేవలం 26,674 కోట్లు మాత్రమే కేటాయించారు. 8.22% నిధులు మాత్రమే. ఈ నిధులు విద్యారంగ అభివృద్ధికి ఏమేరకు సరిపోవు. గత బడ్జెట్ కంటే కేవలం 1.18% నిధులు 3566కోట్లు మాత్రమే పెంచారని, పెంచిన నిధులు విద్యారంగ అభివృద్ధికి సరిపోవని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు 15%నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మూడవ బడ్జెట్ కేటాయింపులో కూడా ఇచ్చిన హామీ మేరకు అయిన నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని, బడ్జెట్ ప్రసంగం లో ప్రాథమిక, ఉన్నత విద్య బలోపేతం, ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి ఊసే లేదని, ఇచ్చిన మాట మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కి1000కోట్లు ఇచ్చారు. తప్ప బడ్జెట్ లో అన్ని యూనివర్సిటీలకు అరకొర నిధులు కేటాయించారని,ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ యూనివర్సిటీల ఏర్పాటు ప్రకటన లేదని, ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా 105 నిర్మిస్తున్నామని ప్రకటించారు ,అదే విధంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు కానీ ఒక్కో పాఠశాల నిర్మాణానికి ఎన్ని కోట్లు అవసరమో తెలుపలేదు, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవి,గురుకులాలు మోడల్ స్కూల్,మైనార్టీ స్కూళ్ళ ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులకు ప్రత్యేక నిధులు ఊసే ఎత్తకుండా,సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు,అద్దె భవనాల్లో నిర్వహణలో ఉన్న వాటికి కొత్త భవనాల నిర్మాణానికి నిధులు కేటాయింపు పై నిధుల చేయకపోవడం సరికాదని, బ్రేక్ ఫాస్ట్ స్కీం ఏర్పాటు,జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం మంచిదే అయిన హామీ అమలు ఆచరణ సాధ్యం కావాలని, పెండింగ్ లో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలే 9300కోట్లు పెండింగ్ లో ఉన్నాయని మరి బడ్జెట్ లో స్కాలర్షిప్ లకు 4343 కోట్లు మాత్రమే కేటాయించారని మరి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల ఊసే లేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు,విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, విద్యార్థులకు ఇంటింటికి ఉచిత ఇంటర్నెట్, విశ్వవిద్యాలయంలో ప్రతి రీసెర్చ్ స్కాలర్ విద్యార్థికి 10వేల రూపాయల ఫెలోషిప్ ఇస్తామని చెప్పారని వాటి గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదని, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుపై ప్రకటన దానికి నిధుల కేటాయింపు పై బడ్జెట్ లో మాట కూడా లేదని, బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని నిధుల కేటాయింపు లేదని కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉంది కాబట్టి నిధులు అధికంగా విద్య శాఖకు వస్తాయని ఆశిస్తే కాంగ్రెస్ కూడా విద్యను నిర్వీర్యం చేసే విధంగా నిధుల కేటాయింపు చేసిందని వెంటనే బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులను సవరించి విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ , అరవింద్, ఆకాష్, సాయి కిషోర్, సురేష్ వంశీ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# పారా తైక్వాండో నేషనల్ లెవెల్‌కు విద్యార్థుల ఎంపిక

**జనగామ, మార్చి 22 (క్విక్ టుడే న్యూస్):**

పారా టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో జనగామ జిల్లాకు చెందిన అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు పాల్గొని స్టేట్ లెవెల్‌లో పతకాలు సాధించి నేషనల్‌కు సెలెక్ట్ కావడం జరిగింది. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు జి. చరణ్, బి. నిఖిల్, బానోతు స్నేహ, బానోతు శ్రేయ, సిద్దు వివిధ కేటగిరీలలో సెలెక్ట్ అయ్యారు. కోచ్ ఎండి. అబ్బాస్ మాట్లాడుతూ, ఈ నెల 28, 29 తేదీలలో కర్ణాటకలో నేషనల్ లెవెల్ పోటీలకు జనగామ పారా టైక్వాండో విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. ఇంకా ఎవరికైనా పారా టైక్వాండో నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న, అంగ వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తానని తెలియజేశారు. నాకు, నా విద్యార్థులకు సపోర్టుగా ఉన్న మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.










# భవన నిర్మాణ కార్మికుల హామీలను అమలు చేయాలి

### జనగామ జిల్లా కన్వీనర్ తుడి అంజయ్య

### మార్చి 30న జనగామ జిల్లా కేంద్రంలో మహాసభ

### హాజరుకానున్న కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**జనగామ, మార్చి 22 (క్విక్ టుడే న్యూస్):**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జనగామ లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్మిక రత్నా, శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత గిన్నారపు మహేందర్ రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్యా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పానుగంటి కాలేబు లు జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్యా పాల్గొన్నారు ఈసమావేశంలో గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ బి.ఎన్.ఆర్.కె.ఎస్.సంఘం మన రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు మన కార్మిక సంఘాలు అన్ని ఏకం కావాలి మనకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు చేయాలన్నారు మరియు కేంద్ర ప్రభుత్వ వైఖరి నాలుగు కోడ్స్ విడుదల విషయం లో కార్మిక సంక్షేమానికి కొరకరాని కొయ్యగా మారింది దేశ వ్యాప్తంగా పలు సంఘాలు ధర్నా లు భారత్ బంద్ కు పిలుపును ఇచ్చిన పలితం లేకుండా పోయింది 1930 లో కార్మిక సంఘాల అనేక పోరాటాల ఫలితంగా ఎంతో మంది రక్తం చిందించి ఆత్మ బలిదానలు చేసిన కార్మికులు ఎంతో మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు 1930 నుండి చేసిన చట్టాలను ఎన్ని ప్రభుత్వాలు ఏర్పడినా చట్టాలను ఏ ప్రభుత్వం కూడా అట్టి చట్టాలను నిర్వీర్యం చేయలేదు కేంద్రం లో ఎన్ డి ఎ ప్రభుత్వం ఏర్పడి మా కార్మిక లోకానికి తీరని అన్యాయం చేస్తుంది ఇప్పటి కైన మనం అన్ని సంఘాలు కలిసి సంఘటితమై కేంద్ర ప్రభుత్వం ను గద్దె దించాలని ఆవేదనను వ్యక్తం చేశారు అన్ని గ్రామాల్లో సంఘాలు బలోపేతమై కేంద్ర ప్రభుత్వ వైఖరి ని ఖండించాలి అని సూచించారు మరియు ప్రతి జిల్లాలో మహాసభలు చేయాలన్నారు ఈ నెల 30.వ తేదీన మన వరంగల్ ఉమ్మడి జిల్లాలో జనగామలో జూబ్లీ ఫంక్షన్ హాల్లో మహాసభను నిర్వహించనున్నాం. ఈ సభకు కార్మిక శాఖ మంత్రి వర్యులు వివేక్ వెంకట్ స్వామి మరియు ఎంపీ లు తదితర ఎమ్మెల్యే లు రానున్నారు అని అన్నారు ఈ కార్యక్రమం లో కో కన్వీనర్లు. తోట సునీల్ . కార్పెంటర్ జిల్లా అధ్యక్షులు దిగోజు సాంబచారి . వెల్డింగ్ సంఘం అధ్యక్షుడు బోట్ల శేఖర్ . వెల్డింగ్ ఉపాధ్యక్షులు ఎండి రబ్బలి . కార్యదర్శి నిమ్మతి శ్రీనివాస్ రెడ్డి .కో కన్వీనర్ లు నిర్మలా సత్యం . తిప్పరపు రామచందర్ గణిపాక లక్ష్మయ్య.తాండ్ర రాములు.తిప్పరపు ఉప్పలయ్య.ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు.జెరిపోతుల కుమారు .పంగా యకయ్య .తదితరులు పాల్గొన్నారు.

